ఆంధ్ర వాహిని (అట్టావా) నిర్వహించిన 1988 శ్రీ రామనవమి కథానికల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ




ఏ కోశానా మొహమాటం అనేది లేకుండా విజృంభిస్తోంది వాన.

తాగొచ్చినవాడిలా తెయ్యి మంటూ వీర చిందులేస్తోంది.

పెద్ద కష్టం వచ్చినవాడి గుండె నిండా బాధ నిండిపోయినట్టు ఆకాశం అంతా దట్టంగా నిండి పోయి వుంది మబ్బు.

అంత జడివానలో, ప్రళయంగా వీచే పెనుగాలిలో, ఆ రోడ్డు జంక్షన్‌లో చలించక నిలబడి వున్నదా విగ్రహం. ఒక చెయ్యి కొంచెం సాచి, వేలుతో చూపుతూ ఏదో చెబుతున్నట్టు వుంది ఆ భంగిమ.

విగ్రహంగా మారిపోకముందాయన ధనికుల కుటుంబంలోంచి వచ్చిన ఒక రాజకీయ నాయకుడు. కారుల్లో తిరిగాడు. విమానాలెక్కాడు. లాయరయ్యాడు. తర్వాత నాయకుడయ్యాడు. చేతుల్లో నలిగిన నోటులా జనం నోళ్ళల్లో నలిగాడు. కీర్తి కిరీటం పెట్టింది. సిరి సింహాసనం ఇచ్చింది. వయుసు మాత్రం వల్లకాటికి తోవతీయక మానలేదు. నాయకుడు విగ్రహం అయిపోయాడు.

వాన వయసులాగే నిక్కచ్చిగా మొత్తుతోంది.

ఇద్దరు గొడుగు లెగిరెగిరిపోతుంటే, బలంగా పట్టుకుని, వేసుకుని విగ్రహం దగ్గరికి వచ్చి నిలబడ్డారు.

మబ్బుల్లోంచి కళ్ళు చెదిరేలాగా ఒక మెరుపు మెరిసింది.

ఫెడేల్మంటూ వురిమింది. చెవులు మూసుకున్నా డొకతను గొడుకు పట్టుకున్న చేతుల్తోనే. వాళ్ళక్కడికి రావడానికి కారణం అది బస్టాపవడమే.

బస్సు వేగిరం వచ్చేస్తే వాళ్ళు వేగిరం ఆస్పత్రి కెళ్ళాలి.

ఆస్పత్రికి వేగిరం వెళ్ళకపోతే నీలూ బెంగ పెట్టేసుకుంటుంది.

"బస్సొస్తుందంటావా అన్నయ్యా?" అడిగాడు హరి.

"అదేవో?" అని శ్రీధరం చికాగ్గా బస్సొచ్చే దిశగా చూశాడు.

హరి విగ్రహంకేసి చూసి "మహానుభావుడిక్కూడా మన్లాగా వానలో తడిసే గతి పట్టింది" అన్నాడు.

శ్రీధరం జవాబు చెప్పలేదు.

అతని మనసు ఆస్పత్రిలో వుంది.

అక్కడతని కూతురు జబ్బుతో వుంది.

మరో ఇరవై నాలుగ్గంటల్లో ఆమెకు ఆపరేషనుంది.

నీలూ పరిస్థితి తండ్రి గుండెని కలవరపరుస్తున్నది. నీలూకి పొట్టలో కురుపయింది. మొదటా సంగతి ఎవరూ కనుక్కోలేకపోయారు.

"నొప్పి, నొప్పి" అంటూ నీలూ పగలు, రాత్రి బాధపడుతుంటే, ఇంటిలో తల్లీ, తండ్రి, తమ్ముడు, చెల్లాయి అంతా ఆమెతోపాటు బాధపడ్డారు.

ఆ వైద్యుడికి, ఈ వైద్యుడికి చూపించారు.

నీలూ పొట్ట నొప్పి తగ్గలేదు. ఇంజెక్షన్లు ఇంక్రీజ్ చేశాయి నొప్పిని.

మాత్రలు మరింత ఉధృతం చేశాయి ఆమె బాధని.

"ఇలాక్కాదింక! ఆస్పత్రిలో చూపించండి" అని చెప్పారు తెలిసినవాళ్ళు.

ఆస్పత్రిలో 'ఆపరేషన్ చెయ్యా'లన్నారు జాయిన్ చేసుకుని.

జాయిన్ చేసి రోజున్నరవుతోంది.

ఆస్పత్రివెంట తిరుగుతున్నారు తండ్రి, తల్లి, బాబాయి.

బాబాయి హరి "అదిగో మన బస్సు" అన్నాడు.

బస్సొచ్చింది. కాని అది వాళ్ళ బస్సు కాదు.

"ఛీ! వెధవ బస్సు! వెధవ్వాన" అన్నాడు శ్రీధరం.

వెధవ్వాన నాయకుణ్ణీ, శ్రీధరాన్నీ, హరినీ ఒక్కలాగే మొత్తుతోంది.

"పోనీ రిక్షాలో పోదాం" అన్నాడు శ్రీధరం.

"ఏదీ రిక్షా? ఈ చుట్టుపక్కలెక్కడా రిక్షాల్లేవన్నయ్యా"

కనుకాగడా పెట్టి గాలించినా ఆ చుట్టూ ఎక్కడా రిక్షా కనిపించడం లేదు.

"ఇంతసేపా బస్సు కోసం చూడ్డం మన తెలివి తక్కువరా! పద నడిచేపోదాం" అన్నాడు శ్రీధరం.

చూసినంతసేపు బస్సు రాదు.

వేచినంతసేపు కావల్సిందేదీ రాదు.

నీలూ కోసం, మొగుడికోసం నాలుగు సంవత్సరాల్నించీ చూస్తున్నాడు శ్రీధరం. ఏ వూరంటే ఆ వూరు పరుగెత్తాడు, ఎవరెవరి గురించి చెబితే వాళ్ళతో మాట్లాడాడు.

నాలుగేళ్ళల్లో నలభై సంబంధాలైనా వచ్చేయి.

నలభైమందీ నాగరికంగానే మాటలాడేరు. నాజూగ్గానే ప్రవర్తించారు. కాఫీలు, టిఫెన్లూ కానిచ్చేసేరు. పెళ్ళి మాత్రం కానివ్వలేదు. నలభై ఇంటూలు (X) పెట్టేసిపోయారు.

శ్రీధరం మేష్టారిగా ఎప్పుడూ, ఏ విద్యార్థికి అన్ని ఇంటూలు పెట్టలేదు ఆన్సరు పేపర్లలో.

నీలూకు మొగుడు రాలేదు కాని కడుపులో నొప్పి వచ్చింది.

నీలూ అత్తవారింటికి వెళ్ళలేదు కాని, ఆస్పత్రికి వెళ్ళింది.

ఆస్పత్రిలో మంచమ్మీదున్న కూతుర్ని తలచుకుని మనసులో దుఃఖించాడు శ్రీధరం. అంతా బావుంటే చక్కగా మొగుడితో కాపురం చేసుకునే పిల్ల. కష్టంతో కాపురం చేస్తున్నది. ఎంత అణచుకుందామన్నా దుఃఖం ఈ వానలా విజృంభిస్తూనే వుంది లోపల.

వాన! వాన! వాన! వురుములు ఉగ్ర నరసింహ మూర్తిలా గర్జిస్తున్నాయి.

గాలి, ఈదురుగాలి పిచ్చివాడిలా అడ్డూ ఆపూ లేకుండా వీస్తోంది.

వాన ఇవాళ పగబడుతోంది అనుకున్నాడు శ్రీధరం విసుగ్గా. ఇద్దరూ బయల్దేరారు గబగబా.

**ఆంధ్రవాహిని (అట్టావా) 1988 శ్రీరామ నవమి కథల పోటీలో రెండవ బహుమతి 300 రూపాయిలు గెలుచుకున్న అడవిగోల కథా రచయిత**

*జననం:* 4-7-1928 *తూర్పు గోదావరి జిల్లా మండపేటలో*

*చదువు: రామచంద్రపురంలో*

*నివాసం:* 1949*లో విశాఖపట్నం వచ్చి అక్కడే స్థిరపడ్డాను.*

*ఉద్యోగం:* 1949 *నుంచి* 1983 *వరకు విద్యాశాఖలో.*

*రచనా వ్యాసంగం:*

*1945లో 'కృష్ణా పత్రిక'లో చిన్న వ్యాసం రాశాను. అదే తొలి రచన. 1947లో 'వినోదిని' మాస పత్రికలో తొలి కథ అచ్చయింది. ఆ తర్వాత 'చిత్రగుప్త, 'చిత్రాంగి', 'తెలుగు స్వతంత్ర', 'ఆనందవాణి', 'భారతి'లోను, ఈనాటి ప్రముఖ సచిత్రవార పత్రికలు*



*'ఆంధ్ర పత్రిక', 'ఆంధ్రజ్యోతి', 'ఆంధ్రప్రభ'ల లోను కథలు, నాటికలు రాశాను. 1955 నుంచి నా సమయాన్ని నాటక రచనకు వినియోగించాను. నా తొలి నాటకం 'నీలి తెరలు' ఆంధ్ర సచిత్రవారపత్రికలో 1956లో సీరియల్‌గా ప్రచురించారు. మధ్యలో అప్పుడప్పుడు కథలు రాసినా నాటక రచనకే ప్రాధాన్యత ఇచ్చాను. 'ఒక గంట సంసారం' నాటిక ఇతర భారతీయ భాషలలోకి అనువదించడం కోసం 'నేషనల్ బుక్ ట్రస్ట్'వారు ఎన్నుకున్నారు. 1976లో 'తెలుగు ఏకాంకీ' సంకలనంలో ఆ నాటికను హిందీలోకి అనువదించి ప్రచురించారు.*

*ప్రచురించిన పుస్తకాలు: నీలి తెరలు, ఇది దారి కాదు, చంద్రసేన (ఈ మూడు నాటకాలు), కళోద్ధారకులు, శ్రీమతులు-శ్రీయుతులు, పాపిష్టి డబ్బు, ఎనిమిది నాటికలు (ఈ నాలుగు నాటికల సంపుటాలు).*

*బహుమతులు: 1959లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన అంతర్ కళాశాలల నాటకోత్సవాలలో 'పాపిష్టి డబ్బు' ఉత్తమ నాటికగా ఎన్నికైంది. 1962లో గూడూరు సాంస్కృతిక సమాఖ్యవారు నిర్వహించిన నాటకాల పోటీలో 'నాగరికులు' నాటికకు ఉత్తమ రచనకు బహుమతి వచ్చింది. 1978 సంవత్సరానికి ఉత్తమ నాటకంగా 'చంద్రసేన'కు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది.*

—అంగర సూర్యారావు

బట్టలు ఇద్దరివీ పూర్తిగా తడిసిపోయాయి. మనస్సులిద్దరివీ అలిసిపోయాయి. వానలో శ్రీధరం చేతిలోని సంచీ తడిసిపోయింది.

సంచిలోని స్టీలు కారేజిలో ఇంత మెత్తటి మజ్జిగాన్నం వున్నాది.

నీలూకు మజ్జిగ అన్నం మెత్తగా పిసికి పెడుతున్నారు. ఇంకే ఆహారం ఆమెకు వెళ్ళడం లేదు. రెండు రోజులయ్యి ఆ మజ్జిగన్నం అయినా చాలా కొద్దిగా మాత్రం ఆమె తినగలుగుతోంది.

నీలూకి పకోడీలంటే ఇష్టం. మిరపకాయ బజ్జీలంటే ఇష్టం. అవుంటే అన్నం, నీళ్ళూ కూడా ఆమె కక్కర లేదు. దగ్గర డబ్బులుంటే అవి కొనుక్కుని తింటుంది తప్పకుండా. ఇంట్లో ఎవరేం ఇష్టపడి తిన్నా, ఆమె అవే చేసుకుని తినేది. అలాంటిది నీలూ చప్పటి మజ్జిగన్నం మీద ఆధారపడాల్సి వచ్చిందిప్పుడు.

"ఎంత ఖర్మం?" అనుకుంది నీలూ బాధతో.

"ఏం ప్రారబ్ధం?" అనుకున్నారు తల్లీ, తండ్రీ.

"ఆపరేషన్ అయి నీ ఆరోగ్యం బావుంటే, మళ్ళా అన్నీ చక్కగా తిందువుగానిలే అమ్మా" అంది తల్లి.

"అమ్మా! ఆపరేషనంటే నాకు భయం వేస్తాందే!" అని ఏడ్చింది నీలూ.

ఆపరేషన్లో చచ్చిపోయిన కొంతమంది గురించి నీలూ విన్నది. 'టేబులెక్కగానే ఆయింతా పోయేట్ట!'

'ఇంకా కత్తి పెట్టకుండానే...' లాంటి వార్తలు వింటోందామె.

నీలూ చచ్చిపోయినవాళ్ళని తల్చుకునేది ఆ దారెంట స్కూలుకి, కాలేజికి వెళ్తున్నపుడు, వస్తున్నపుడూ. బస్సులోంచి ఆ విగ్రహాన్ని చూసేది.

కనిపించినంతసేపూ విగ్రహాన్ని కలవరపాటుతో చూసేది నీలూ.

చనిపోయినవాళ్ళందరూ విగ్రహాలవుతారా? అవరు- అని చెప్పుకునేది. కొంతమందే అవుతారు. గొప్పవారవాలి! అంటే గొప్ప పనులు చేయాలి! గొప్ప కార్యాలు అంటే ఏవైనా సరే!

గొప్ప పుస్తకాలు రాసినవాళ్ళు, పండితులు, జనంలో బాగా పేరు తెచ్చుకున్నవాళ్ళు, ప్రజల్ని పరిపాలించిన వాళ్ళు- వీరంతా విగ్రహాలవుతారు. గుళ్ళల్లో విగ్రహాలకు దైవత్వం వున్నట్టే, ఈ బహిరంగ విగ్రహాలకు ఏదో ప్రాముఖ్యం వుండాలి. ఏ విధంగానైనా జనం నోళ్ళలో నలగాలి.

నీలూకి ఆలోచించితే, తనూ విగ్రహం అయితే? అని అనిపించింది. తనలో ఏముంది గొప్పదనం? ఏమీ లేదు. కాని, ఆ తలంపు మాత్రం తరచు నీలూకు కలుగుతూ వస్తోంది. ఇలా ఎందుకు అనిపిస్తున్నదో తనకే తెలీదు. ఒకమారు తల్లితో అంటే, "నీ మొహం వూర్కో! అనారోగ్యం ఆలోచనలూ నువ్వూను!" అనేసిం దావిడ. అనారోగ్యం ప్రవేశించాక, డాక్టర్ల దగ్గరికి వెళ్ళేటప్పుడు, వచ్చేటప్పుడు నీలూ ఇంకా కుతూహలంతో ఆ విగ్రహాన్ని చూస్తూనే వుంది.

కడుపులో పుండు గురించి విన్న నీలూ తన అంతిమ ఘడియల్ని తలచుకుంది భయంతో, బాధతో.

## ఆంధ్రవాహిని (అట్టావా) 1988 శ్రీరామ నవమి కథల పోటీలో మొదటి బహుమతి 500 రూపాయిలు గెలుచుకున్న 'మాధురీ మాధవం' రచయిత

జయనామ సంవత్సర శ్రావణ బహుళ పంచమీ శుక్రవారంనాడు (అంటే ఆగష్టు 18, 1954) పుట్టాను. శ్రీకాకుళం జిల్లా, వావర గ్రామంలో. (ఇది ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దుల్లో పర్లాకిమిడి దగ్గర వుంది) పాల



కొండలో అక్షరాభ్యాసం. శ్రీకాకుళం మునిసిపల్ హైస్కూల్లో సెవెంత్ ఫారం దాకాను. అక్కడే గవర్నమెంట్ కాలేజీలో బి.యస్సీ. చదువు. తరువాత ఆంధ్రా యూనివర్సిటీ నుంచి (1975) ఇంగ్లీష్ లిటరేచర్‌లో ఎం.ఎ. ఫస్ట్ క్లాసులో ఉత్తీర్ణత, 'స్వాతంత్ర్యానంతర భారతీయాంగ్ల కవితారీతులు' అన్న అంశంపై రాసిన సిద్ధాంత వ్యాసానికి పిహెచ్.డి. గత పదేళ్ళుగా (1978 నుంచి) కాకినాడ పి.జి. సెంటర్‌లో లెక్చరర్‌గా ఉద్యోగం.

ఎం.ఎ. చదువుతున్న రోజులనుంచి కవితలు, కథలు రాస్తున్నాను. 1980లో 'గోదావరి గల గల గలలు' (కవితా సంకలనం), 1986లో On the Banks of the Nagavali (ఆంగ్ల కవితా సంకలనం) అచ్చయ్యాయి. ప్రస్తుతం అచ్చులో వున్న 'అంతర్వాహిని' (కవితా సంకలనం), 'పూల వంతెన' (18 కథలు). వివిధ పత్రికలలో ఇప్పటికి దాదాపు యాభై కథలు, అనేక కవితలు వచ్చాయి. వ్యాసాలు, పుస్తక సమీక్షలు కూడా రాశాను. నన్ను ఎక్కువగా ప్రోత్సహించింది ఆంధ్రజ్యోతి వారపత్రికే. కృతజ్ఞతలు. ప్రస్తుతం అనువాదాలు విరివిగా చేస్తున్నాను. 'ఏలిస్ ఎడ్వంచర్స్ ఇన్ వండర్ లేండ్', టాగోర్ 'చిత్రాంగద', 'గీతాంజలి', 'మన వార్తాపత్రికల కథ' (NBT వారికోసం) మొదలైనవి అనువదించిన పుస్తకాలు. ఇంకా ఎంతోమంది దేశ, విదేశీయుల కవితలు, కథలు తెలుగులోకి అనువదించాను.

నా 'మాధురీ మాధవం' కథకు ప్రథమ బహుమతి ఇచ్చిన ఆంధ్రజ్యోతి పత్రికకు, న్యాయ నిర్ణేతలకు, అట్టావాలోని తెలుగువారికి నా కృతజ్ఞతలు.

కె. గోదావరిశర్మ

'ప్చ్! ఆపరేషనంటే కత్తితో కడుపుని కోస్తారు! తనప్పుడు చచ్చిపోతుంది. అయ్యయ్యో! తన జన్మకి ఏ గుర్తింపూ లేదు గదా!' అని నీలూ కళవెళపడింది.

ఏ గొప్ప పనీ చేయకుండా తను మరణిస్తుందా?

ఏదీ సాధించకుండా, ఏ ప్రత్యేకతా లేకుండా, వట్టినే, సాధారణంగా మామూలుగా తను రాలిపోతుంది. ప్చ్! ఆత్మంటూ వుంటే ఈ అసంతృప్తి వుండిపోతుంది.

"నాన్నా! నేనేదీ సాధించలేకపోయాన్నాన్నా!" అందామె నీలూ తండ్రితో.

అతను నవ్వి, "ఏమిటమ్మా సాధించడం?" అన్నాడు.

"పెద్ద చదువు కాని, మంచి ఉద్యోగం కాని, ఏ రంగంలోనైనా పేరు ప్రతిష్ఠలు కాని ఏవీ సాధించలేకపోయేన్నాన్నా."

"అవా! నేనింకా మరేదో అనుకున్నాను..."

తండ్రి ఆమెను ఆశ్చర్యంతో చూస్తుండిపోయాడు. ఇదేం కోరిక?!!

* * *

నీలూని ఆపరేషన్ థియేటర్లోకి తీసుకువెళ్ళారు.

ఇవతల తండ్రి, బాబాయి, తల్లి అంతా ఆరాటంగా, ఆత్రంగా వున్నారు.

డాక్టరు అసంతృప్తి నిండిన వదనంతో శ్రీధరాన్ని సమీపించాడు.

"సారీ సర్!"

"ఆ!"

"బల్లమీద కత్తి శరీరంలో పెట్టీ పెట్టకుండానే ప్రాణం పోయింది. ఇట్లా అవుతుందనుకోలేదు. ఆమె చాలా బలహీనం. బహుశా ఎంతో భయం వల్ల ఇలా



హైదరాబాద్‌లో ప్రఖ్యాత సాంస్కృతిక సంస్థ యువకళావాహినివారి 'కె.వి.రెడ్డి సూపర్ డైరెక్టర్ అవార్డు-87'ను ప్రముఖ దర్శకులు శ్రీ సింగీతం శ్రీనివాసరావు ('పుష్పకవిమానం') కు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు ప్రదానం చేస్తున్న దృశ్యం

"మరేదోనా!"

"అవునమ్మా! నీ ఈడుకి వివాహం జరగాలి ఆడపిల్లకి. ఆ అచ్చటా, ముచ్చటా, ఆ సుఖం సంతోషం ఏవీ లేకుండానే- ప్చ్! ఈ మాయదారి రోగం నీకు దాపురించింది."

"ఆపరేషన్ సక్సెస్ అవుతుందని నాకు నమ్మకం లేదు నాన్నా! నాకేదో 'సిక్స్త్ సెన్స్' చెబుతున్నది నాన్నా, నా ఆయుర్దాయం అయిపోతున్నదని!"

"తల్లీ వూర్కో!" అతనేడ్చాడు.

'నాన్నా! ఇది వెర్రిగా మీ అందరికీ అనిపించవచ్చు, కాని నా మనసులో చాలా కాలంగా, ఇప్పుడు, బలంగానూ కలుగుతున్న కోరిక!"

"చెప్పు తల్లీ!"

"నా విగ్రహం తయారుచేయించండి. ఈ కోరికైనా తీరాలి నాకు" అన్నదామె.

ఒక్కోసారి జరగడానికి అవకాశం వుంది."

మరి ఏ మాటలూ చెవుల్లో పడలేదు. తండ్రి, తల్లి స్పృహ తప్పిపోయారు. నీలూ జీవితం ఇలా ముగుస్తుందని వాళ్ళు తలచలేదెన్నడూ.

నీలూ శరీరాన్ని టాక్సీలో ఇంటికి తీసుకువస్తున్నప్పుడు త్రోవలో ఆ విగ్రహాన్ని శ్రీధరం తదేకంగా చూశాడు. నీలూ ఏ ప్రత్యేకత లేకుండా మరణిస్తున్నానని దానికి అసంతృప్తి మిగిలిపోయింది. పెళ్ళయితే, భర్తాపిల్లలు దాని జీవితానికి ప్రత్యేకతలు అయ్యేవారు. కాని అదీ లేదు నీలూకి!!!

* * *

నీలూ వివాహం కోసం దాచిన డబ్బుతో శ్రీధరం ఒక చిన్న విగ్రహం నీలూది తయారుచేయించి, ఇంటిలో టేబుల్ మీద వుంచాడా రోజున.